


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 8 సెప్టెంబర్ 2025 పేజీలు 9


### రెండో రోజు ప్రశాంతంగా కొనసాగిన

## గణేశ్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం

### నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జంట నగరంలో గణేష్ విగ్రహాల సామూహిక నిమజ్జనం కార్యక్రమం రెండో రోజైన ఆదివారంకూడా ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గణేష్ విగ్రహాల నిమజ్జనంకు సంబంధించి పూర్తి వివరాలను ట్యాంక్‌బాండ్‌వద్ద విలేకరులకు వెల్లడించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట ప్రారంభం అయిన మూడవ రోజునుంచి 11వ రోజువరకు మొత్తం 1,40,00 గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని బల్దియా అధికారులు తెలియజేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇందులో 1,20,000 విగ్రహాలను బేబీ పాండ్స్, ఇతర చిన్న చెరువుల్లో నిమజ్జనం చేయడం జరిగిందని,తమ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియద్వారా నగరంలో 12030 విగ్రహాలు నమోదు అయినట్లు, వీటిలో ప్రధానంగా నిమజ్జనానికి ముందు రోజుల్లోనే

మిగతా 2లో

### తెలంగాణ సాయుధ పోరాటంలో

## 4,000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారు

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం



హయత్ నగర్, మేజర్ న్యూస్: సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, దేశంలో పేదలకు 10,000 ఎకరాల భూములు పంచింది కమ్యూనిస్టులు మాత్రమేనని, సాయిధ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం డివిజన్ లోని ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో వీర తెలంగాణ సాయుధ పోరాటాలు హ వక్రీకరణాలు అనే అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తమ్మినేని మాట్లాడుతూ ఏందిరా బిజెపి పార్టీ ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ వక్రీకరించడం సిగ్గుచేటు అన్నారు. ఓటు రూపంలో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని అక్కడికి వచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్, కమిటీ సభ్యులు కీసర నర్సారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో...అంగరంగ వైభవంగా గణనాథుడి శోభాయాత్ర

### -నిమజ్జనోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు -స్వాగత వేదిక నుంచి భక్తులకు ఘన స్వాగతం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక నవరాత్రులు ఉత్సవాలను పురస్కరిం చుకుని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో నెలకొల్పిన విగ్రహాల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం రాత్రి వరకు నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజుల క్రితం వినాయక చవితి ని పురస్కరించుకొని గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి 9 రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి విగ్రహాలను సఫిల్ గూడ, బండ చెరువులలో నిమజ్జనం చేశారు. కొలువుదీరిన గణనాథులను ప్రత్యేక వాహనాలలో పురవీధులలో ఊరేగింపుగా తరలించారు. ఈ శోభాయాత్రలో యువకుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళతో ఆనందోత్స వాల నడుమ కొనసాగింది. పలు ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతుల్లో గణనాథులకు ప్రజ లు మంగళహారతులతో స్వాగతం పలికారు. నిమజ్జన సమయంలో గణపయ్య విగ్రహాలు చెరువులలో

మిగతా 2లో

## నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనులను మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు రక్షించే అభివృద్ధి పరచామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధులమై ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్, సంక్షేమ సంఘం నాయకులు ఉదయ్ గంజి, జనార్దన్, మోహన్, అంజి, యశ్వంత్, వసంత్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఎంజే కాలనీలోని హిల్ వ్యూ అపార్ట్మెం ట్ ముందు సిసి రోడ్డు వేసినందుకు స్థానికులు, కార్పొరేటర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీ త శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఐక్యతతోనే కాలనీలు శరవేగంగా అభివృద్ధి చెందుతా యన్నారు. అభివృద్ధి విషయంలో కాలనీ ప్రజలు అందరూ ఒకే మాటపై నిలబడాలని సూచించారు. ఇంకా మీ కాలనీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు. అంతకు ముందు కాలనీ వాసులు మాట్లాడుతూ తాము రోడ్డు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకుని వెళ్ళిన వారం రోజుల్లోనే సీసీ రోడ్డు వేయడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. గత 10 ఏళ్ళుగా ఈ సమస్యను తాము ఎన్ని సార్లు అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టు కున్నా, తమ గోడు పట్టించుకునే వారే లేరని కాలనీ వాసులు వాపోయారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్, ప్రసాద్ చౌదరి, హిల్ వ్యూ అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ జ్యోతి కుమార్, సెక్రెటరీ ప్రసాద్, డేవిడ్, చెన్నప్ప, సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

## జియాగూడ ఆది జాంబవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక లడ్డును కైవసం చేసుకున్న ఎం.వెంకటేష్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇందిరానగర్‌లోని ఆది జాంభవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనల్ల పోచమ్మ,ముత్యాలమ్మ దేవాలయం ప్రాంగణంలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహంవద్ద శనివారం లడ్డు వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో మెట్టుపల్లి వేంకటేష్ లడ్డు వేలంపాటలో ఏకంగా 61వేలకు పాడి వినాయకుడి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం..!!



ముషీరాబాద్ మేజెర్ న్యూస్ :రామభక్త హనుమాన్ చౌని లోయువత జయవంతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపు



కూకట్ పల్లి,మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధు కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అలంకరించిన గణనాథుడి విగ్రహాన్ని భక్తులు మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఊరేగించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంలో మొదటి లడ్డును 1,05,000 రూపాయలకు రాజు దంపతులు, రెండవ లడ్డూ 76,000 రూపాయలకు శ్రీనివాస్ రావు దంపతులు దక్కించుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు పెద్దఎత్తున హారతులు సమర్పిస్తూ, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో కాలనీలో ఐకమత్యం, అభివృద్ధి, శాంతి సౌభ్రాతృత్వాలు మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగేష్, రవి, రాజయ్య, బలరాం, రాంచేందర్ రావు, రాజు, తేజ, రోహిత్, సాయి తేజ, వర్షిత్, కార్తీక్, కౌశిక్, రాధిక, అమృత, చంద్రకళ, సారిక,రజిత, సంగీత, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా...రాందాసు రాజుముదిరాజ్' జన్మదిన వేడుకలు





మల్కాజిగిరి, నిఘూన్యూస్: బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ రాందాసు రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకు న్నారు. బంధుమిత్రులు, కాలనీ వాసులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అనుచరుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేశారు. ఆయనకు వారు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని, అదే విధంగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ ను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు భాగ్యానంద్ రావు,బాలస్వామి, జానీ సాగర్,మదన్ మూర్తి, లడ్డురావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఊరేగింపులో ఆకట్టుకున్న దేవతామూర్తుల వేషధారణలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ శోభా యాత్రలో భాగంగా శనివారం రాత్రి మల్కాజి గిరిలో వినాయక విగ్రహాలు ఊరేగింపు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పలు కాలనీ లలో వివిధ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నెల కొల్పిన గణేష్ విగ్రహాలను సమీప చెరువుల లో నిమజ్జనానికి తరలించారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి ఎస్ పీ నగర్ లో శ్రీకాంత్, బన్నీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం సఫిల్ గూడ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ ఊరేగింపులో విచిత్ర వేషాధారణతో,దేవతామూర్తుల వేష ధారణలో కళాకారులు భక్తులను ఆకట్టుకు న్నారు. సంప్రదాయబద్ధంగా పలు దేవతా మూర్తుల వేషాధారణతో, వారి హావభావాల తో తిరుగుతూ శోభాయాత్రలో కనువిందు చేశారు.




# గణనాధుని మండపం వద్ద అన్నప్రసాద వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథపురం నవ యుగ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండ పం వద్ద ఆది వారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ హజరై గణనాధుడిని దర్శనం చేసుకుని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆర్గనైజర్ బాలాజీ, రామకృష్ణ లను ఆయన సన్మానిం చారు. ఎంతో వైభవంగా గణేష్ ఉత్సవాలు నిర్వహి స్తున్న వీరికి ఆ గణనా ధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరుకున్నారు.



గణేష్ మహారాజ్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం పురస్కరించుకుని మల్కాజిగిరి సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్దకు విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మౌలాలి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ, ఆశ ,భాగ్యరాణి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. రోహిత్ తో పాటు స్వాగత వేదికనుంచి వారు భక్తులకు ఘన స్వాగతం పలికారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# జిహెచ్ఎంసిపై ఆప్ పార్టీ జెండా ఎగరాలి

## ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి భవనంపై ఆ పార్టీ జెండా ఎగరాలని, వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాచరణ రూపొందించామని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. హైదరాబాద్, లిబర్టీ, పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పార్టీ హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మొదటి విడతలో 50వేల సభ్యత్వం చేయాలనీ నిర్ణయించామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యాలు, ప్రజలకు చేసే సేవలను పార్టీ నేతలు వివరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీని కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, దీని కోసం నాయకులూ బుర్ర రాము గౌడ్, అబ్దుల్ ముక్తాదిర్, విజయ్ మల్లంగి లతోకూడిన కమిటీ వేశామన్నారు. త్వరలోనే ఈ కమిటీ సమావేశమై సభ్యత్వ నమోదు ఎలా చేయాలనే దానిపై నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కమిటీ జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని ప్రాంతాలలో కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలు పెట్టి, వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలనీ నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంతోపాటు పేదల పార్టీగా పేరొందిన ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వంను ముఖ్యంగా యువత తీసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆప్ నగర నేతలు మహమ్మద్ మజీద్, హేమసుదర్శన్ జిల్లోజు, సాదిక్, శివాజీ, రమ్య గౌడ్, ఎస్ ఎన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, దర్శనం రమేష్, అజీమ్ బైగ్, లియాఖత్ ఖాన్, ముక్తర్, తేజ లు పాల్గొన్నారు

# ఫార్మా నాయకత్వం భారత్ గ్లోబల్ శక్తిగా ఎదుగుతోంది

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎమ్ఏ) మరియు హీరా (హెల్త్‌కేర్ ఎడ్యుకేషన్ ఎకానమీ రీసెర్చ్ అసోసియేషన్) సంయుక్తంగా నిర్వహించిన ఫార్మా లీడర్‌షిప్ కాన్‌క్లేవ్ 2025ను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ, విద్య, పరిశోధన, విధానాల రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని ఫార్మా ఇన్నోవేషన్, నాయకత్వం, నియంత్రణ రంగాల భవిష్యత్‌పై చర్చించారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ ఇప్పుడు గ్లోబల్ ఆర్డర్‌ను మలుస్తున్న శక్తిగా ఎదుగుతోందని, హైదరాబాద్ ఈ పరివర్తనకు కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. వ్యాక్సిన్ డిప్లోమసీ, ఫార్మా ఇన్నోవేషన్‌లో నగర పాత్రను గుర్తుచేస్తూ హెచ్ఎమ్ఏ ఆరు దశాబ్దాల మేనేజ్‌మెంట్ ప్రయాణాన్ని ఆయన పొల్చారు. ప్యానెల్ చర్చల్లో శరత్ చంద్ర మారోజు అకడమియా%–%ఉద్యముల అనుసంధాన కార్యక్రమాలను వివరించగా, నాట్కో ఫార్మా మాజీ డైరెక్టర్ అనుప్ అన్విత్ చౌదరి, డాక్టర్ రెడ్డీస్‌కు చెందిన అనుప్ అవిజిత్ చౌదరి పరిశోధన, అభివృద్ధిని కాంప్లెక్స్ జనరిక్స్, కొత్త ఫార్ములేషన్స్ వైపు మలచాలని సూచించారు.థాట్ లీడర్స్ ప్రసంగాల్లో అజిత్ కుమార్ సత్పతి రోగి కేంద్రిత మెడిసిన్ ప్రాముఖ్యతను, సంగ్రామ్ సరఫరా గొలుసు సమర్థతను, అన్షుమన్ క్వాలిటీ ఆడిట్స్, పనితీరు కొలతలను, పత్ర రంజన్ డేటా ఆధారిత కంప్లయన్స్ పద్ధతులను వివరించారు.రెండవ సెషన్‌లో మీతా అస్తానా నియంత్రణాధికారులు, పరిశోధకులు, పరిశ్రమ ఒకే తీరులో నడవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ, అలాంటి భాగస్వామ్యాల వల్లే విప్లవాత్మక ఆవిష్కరణలు సాధ్యమవుతాయని



తెలిపారు. ఐఏఎస్ (రిటైర్డ్) అజయ్ మిశ్రా భారత్ కాలనీయ యుగం నుంచి నేటి ఆర్థిక, రాజకీయ మార్పుల వరకు ఎదుర్కొన్న పరిణామాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శరత్ చంద్ర మారోజు విద్యార్థులను ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దేందుకు ఈడీపీ, ఐఆర్‌పీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, త్వరలోనే పరిశ్రమ, అకడమియా, విధాన నిర్ణేతలతో కలిసి నైపుణ్య లోటుపై నివేదికను విడుదల చేస్తామని వెల్లడించారు. గీతం డైరెక్టర్ డా. రామకాంత్ బాల్ హెచ్ఎమ్ఏ%–%హీరా సహకారం పరిశ్రమ, విద్యా రంగాల మధ్య దూరాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. హెచ్ఎమ్ఏ తన మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా భవిష్యత్ సిద్ధ నాయకులను తయారు చేయడంపై కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. కార్పొరేట్ నాయకులు, రక్షణ వ్యూహకర్తలు, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, పౌర ఇన్నోవేటర్ల అనుభవాలను కలుపుతూ ఏఐ, ఈఎస్జీ, సస్టైనబిలిటీ, ఇంట్రాప్రెన్యూర్షిప్ వంటి అంశాలపై దృష్టి సారించి, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు భాగస్వామ్యులను సిద్ధం చేస్తున్నామని ప్రకటించింది.

# కాలనీ పార్క్‌కు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 – జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ – 3 సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలోని పార్కుకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జిహెచ్ఎంసి పరిధిలోని అనేక కాలనీలలో పార్కులను అభివృద్ధి పరిచామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఫేజ్ 3 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుధాకర్, మాలాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి తరలిన గణనాథుడు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఎస్ పీ నగర్ లో శివాజీ సేన అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బీఆర్ఎస్ నాయ కులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ అనంతరం నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాగ్యా నందరావు, జోగు శ్రీనివాస్, ఆదినారాయణ, సంతోష్ గుప్తా, రోలెక్స్ గణేష్,బాలస్వామి, కాశీనాథ్ యాదవ్,నూనెముంతల రాజుగౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒకటి నిర్మాణం అనుమతులు రెండు

## నిద్ర మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: టి.ఎస్. బి.పాస్ చట్టాన్ని తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా హయత్ నగర్ సర్కిల్ నిలుస్తుంది. ఇందుకు నిదర్శనం అధికారులు చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు కారణమని పలువురు సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేదు ..కొందరు అక్రమ నిర్మాణ దారులు తాము పాడింది పాటగా మారిపోయింది. హయత్ నగర్ సర్కిల్ నాగోల్ పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు లు వేయడం అనుమతులు లేకుండా అదనంగా భవనాలు నిర్మించడం ఇక్కడ కామన్ గా మారిపోయింది. ఓ గృహ నిర్మాణదారుడు హయత్ నగర్ సర్కిల్ నాగోల్ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారికి దగ్గర లో టి.ఎస్. బి.పాస్ నుండి స్టిల్ ప్లస్ అప్పర్ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని..ప్రభుత్వ నియమ, నిబంధన ఉల్లంఘించి యధేచ్చగా రెండు అంతస్తులు అదనంగా నిర్మిస్తున్నాడు..కానీ ఇక్కడ నిర్మాణం ఒక్కటే అనుమతులు రెండు ఇలా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణంపై అధికారులు అలసత్వం వీడి చట్టపరమైన చర్యలు తీసుకునేది ఎప్పుడు, రంగు పడ్డా తర్వాత ?

## బిబి ఫ్రెండ్స్ అసోసియేసన్ లడ్డు ధర 1 లక్ష 10 వేలు..
## లడ్డును దక్కించుకున్న స్థానిక భక్తురాలు నీరజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బిబి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శుక్రవారం జరిగిన గణపతి లడ్డు వేలం పాటలో 1 లక్ష 10 వేల రూపాయలకు లడ్డును కైవ సం చేసుకున్న స్థానిక మహిళా గృహిణి నీరజ. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎంజెపి బీసీ గురుకుల పాఠశాలలో మంత్రుల ఆకస్మిక పర్యటన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటించిన మంత్రులు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి, విధిగా మెనూ పాటించాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని, పాఠ్య ప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయిందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యం నిర్దేశించుకుని విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని, క్రీడల్లో రాణించాలని మంత్రి శ్రీహరి సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఇద్దరు మంత్రులు ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన జి.సంధ్య రాణి, విద్యాదాన్ స్కాలర్‌షిప్ పొందిన ఎస్.శ్రావణి, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఎస్.మాధవి, అనితలను మంత్రులు ప్రత్యేకంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ జె.శ్రీలత, విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. మంత్రులు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, కళా ప్రదర్శనలో పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా డ్రాయింగ్ వేసి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.

## భక్తులకు ఘనస్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక విగ్రహాలు నిమజ్జనోత్సవం సందర్భంగా మల్కాజిగిరి సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికను శని వారం రాత్రి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులు సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల నిమజ్జ నానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు వారు స్వాగత వేదికపై నిలబడి ఘన స్వాగతం పలికారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టా చార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉం టుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రులు పుర్తిచేసుకొని నిమర్జన కార్యక్రమంలో భాగంగా పలు కాలనీల్లో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రులు అంగరంగ వైభవంగా పూజలందుకొని తుది రోజు ప్రతి కాలనీల్లో మేళతాలల డప్పు వాయిద్యాల మస్య భక్తి భవతో ఉరిగిపు కొనసాగిస్తూ ఆ గంగమ్మ ఓడిలో వినాయక ప్రతిమను నిమర్జనం చేయడం మన సనాతన ధర్మానికి చెల్లుతుందని వారు అన్నారు. ఇలాంటి మహతర కార్యక్రమంలో నేను పలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను విఘ్నవినాయకుని కృపతో అన్ని శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# తెలుగు బిడ్డను ఉపరాష్ట్రపతిగా గెలిపించుకుందాం

### -జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంఘీభావం తెలిపిన పలువురు మేధావులు



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : త్వరలో జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు 'రాజ్యాంగ అమలుకు– రాజ్యాంగ విధ్వంసానికి' మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. రాజ్యాంగాన్ని, కాపాడుకోవాలంటే తెలంగాణ బిడ్డ, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించుకోవాలని వారు కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంఘీభావంగా ఆదివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం, పౌర హక్కుల నేత ప్రొ.హరగోపాల్, విద్య కమిషన్ సభ్యులు పిఎల్.విశ్వేశ్వరయ్య, సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ రాజ్యాంగ విలువల రక్షణకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు తెలుగు రాష్ట్రాల ఎంపీలు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు చేయడం వల్ల, బిఆర్ఎస్ పార్టీ ఓటు వేయమని చెప్పడం సరికాదన్నారు. ఆయన ఇండియా కూటమి అభ్యర్థి అని గ్రహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర కూడా ఉందనే విషయాన్ని బిఆర్ఎస్ గ్రహించి, ఆయనకు మద్దతు ఇవ్వాల్సిన నైతిక బాధ్యత వారిపై ఉందన్నారు. ఆయన గెలుపు తెలుగు జాతి వికాసానికి మరింత దోహదం చేస్తుందని అన్నారు. ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగ అమలు కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి జీవితాంతం పాటుపడ్డారని, చరిత్ర, న్యాయశాస్త్రం మీద సంపూర్ణ అవగాహన ఉన్న ఆయనను గెలిపించాలని కోరారు. నేడు విశ్వవిద్యాలయలలో బోధన అంశాలపై అధ్యాపకులు భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ ఆయనకు మద్దతు ఇవ్వకపోతే, ఇప్పుడు ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకం కోల్పోతుందని అన్నారు. అలాగే తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ తెలుగు వాడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతుగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పదవీ రాష్ట్రపతి పదవీ లాగా కాదని, రాజ్యసభలో ఛైర్మెన్ గా కూడా కీలక బాధ్యతలు వహిస్తారన్నారు. అలాంటి కీలకమైన పదవీకి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేంద్ర హెూంశాఖ మంత్రి సుదర్శన్ రెడ్డిని నక్సలైట్ సానుభూతిపరుడుగా మాట్లాడుతున్నారని, ఆయన పదవీ విరమణ తరువాత బిజెపి ప్రభుత్వం ఆయనను గోవా లోకాయుక్తగా నియమించినప్పుడు అది గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే సుదర్శన్ రెడ్డిని గెలిపించాలన్నారు. పిఎల్ విశ్వేశ్వర్ రావు, రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్ లు మాట్లాడుతూ జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు 82 ఓట్లు మాత్రమే తేడా ఉన్నాయని, బిఆర్ఎస్, టిడిపి, జనసేన, వైఎస్సార్ సీపీ పార్టీల ఎంపీలు ఆయనకు ఓటు వేస్తే గెలుస్తారని స్పష్టం చేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : సిరాజ్ డాన్స్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో గురుదేవోభవ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను గురురత్న, సేవరత్న పురస్కారాలతో సన్మానించారు. ముఖ్య అతిథులుగా సరస్వతి ఉపసకులు దైవజ్ఞ శర్మ , యువ హీరో సిద్దార్థ్ సాయి నువ్వుల , డాక్టర్.నాగబాబు, డాక్టర్ ప్రసన్న కుమారి, సమాజ సేవకులు షేక్ షంషీర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి సిరాజ్ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమి కళా, సేవ నంది పురస్కారాలతో సన్మానించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఎం. ధనలక్ష్మి రత్నకుమారి , రజిత , గీతాంజలి కులకర్ణి, పులిపాక దేవేందర్ దేవా, డా.నారెడ్ల కల్పన, ఎడ్ల వనిత, డా.మహంకాలి, నాగలక్ష్మి, తిరుమల బిందు, పేరిణి ఇంద్రజ, పేరిణి అభినయ, శివ సాగర్, బాలక్రిష్ణ, చెలుమల శివాని, శ్రేయచౌదరి చెన్నూపాటి,కీర్తి సిరికొండ ను గురురత్న పురస్కారాలతో సన్మానించారు. క్రీడా రంగంలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న చిన్నారులు షన్వి, ఇషిక లను అవార్డులతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత స్థాయిలో ఉండడానికి తల్లి తండ్రుల తరువాత గురువుల కృషి ఎంతో ఉందన్నారు. సిరాజ్ మాస్టర్ గురువులని గుర్తించి వారిని సన్మానించడం ఎంతో అభినందనీయమని కళలను కాపాడుతు ఎంతో మందికి వేదిక కల్పించి అవకాశాలు కల్పిస్తున్న సిరాజ్ సంస్థకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. %శ్రీ%ప్రోగ్రాం ఆర్గనైజర్ డా.ఎస్ కె.సిరాజ్ మాట్లాడుతూ.. తన ప్రతి కార్యక్రమానికి దిగ్విజయం చేయడం లో తోడుగా ఉన్న గురువులకు, తల్లి తండ్రులకు, చిన్నారులు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## దేశంలోనే ప్రతిష్టాత్మకంగా గణేష్ ఉత్సవాల నిమజ్జనం హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరుగుతుంది : మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోనే ప్రతిష్టాత్మకంగా గణేష్ ఉత్సవాల నిమజ్జనం హైదరాబాద్ నగరంలో ఘనంగా ప్రశాంతంగా జరుగుతుందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన ప్రత్యేకంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నగర మేయర్ జి. విజయలక్ష్మి,డి.జి.పి.డా. జితేందర్,పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, ,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతోకల్సి ఏరియల్ సర్వే నిర్వహించి,అనంతరం బేగంపేట్ ఏయిర్ పోర్టులో నిమజ్జనంకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. సాయంత్రం సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డిగారు ట్యాంక్‌బాండ్‌పై ఆకస్మికంగా నిమజ్జనాన్ని పరిశీలించడం జరిగిందని, అన్ని వినాయక విగ్రహాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ట్యాంక్‌బాండ్‌కు చేరుకుంటున్నాయని,పురానాపూల్,చార్మినార్ ప్రాంతాలనుంచి వినాయక విగ్రహాలను ట్యాంక్‌బాండ్‌వైపుకు వస్తున్నాయని, ఖైరతాబాద్ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి అయ్యిందని, ఇక్కడ ఏలాంటి ఇబ్బందులు కలుగలేదని,ప్రజలందరి సహకారంతో అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరుగుతుందన్నారు. దేశంలోనే అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలు జరుగుతు న్నాయని,ఇప్పటివరకు మొత్తం 2లక్షలకుపైగా విగ్రహాలు నిమజ్జనం పూర్తి అయ్యిందని ఆయన చెప్పారు.

# తెల్లాపూర్‌లో కొత్త స్పోర్ట్స్ సెంటర్‌ను ప్రారంభించిన గేమ్ పాయింట్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లో అగ్రగామి స్పోర్ట్స్ సెంటర్ల శ్రేణి గేమ్ పాయింట్ తన అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త సెంటర్‌ను తెల్లాపూర్‌లో ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 9 ఎయిర్-కూల్డ్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫుట్‌బాల్ క్రికెట్ కోసం మల్టీ-స్పోర్ట్స్ టర్ఫ్, బౌలింగ్ మెషిన్‌తో క్రికెట్ నెట్స్, టేబుల్ టెన్నిస్, పూల్ టేబుల్ ప్లేయర్లకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ బుక్ అండ్ ప్లే, మెంబర్షిప్‌లు, టోర్నమెంట్లు, పిల్లలు, యువత, కుటుంబాలు మరియు వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ప్రొఫెషనల్ కోచింగ్ అందించబడుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్, నల్లగండ్ల రెసిడెన్షియల్ ప్రాంతాలకు సమీపంగా ఉన్న ఈ సెంటర్, హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ దగ్గర ఉండటం తో కార్పొరేట్ స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహించడానికి కూడా సౌకర్యవంతమైన ప్రదేశంగా మారనుంది. అన్ని సౌకర్యాలను సులభంగా గేమ్ పాయింట్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ప్రారంభ కార్యక్రమంలో జాగిల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి నారాయణం మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలను హైదరాబాద్ కమ్యూనిటీలకు అందుబాటులోకి తెచ్చి గేమ్ పాయింట్ ఒక సానుకూల మార్పు తీసుకొస్తోంది. ఇలాంటి సెంటర్లు పిల్లలు, ప్రొఫెషనల్స్, కుటుంబాలు చురుకైన జీవనశై లిని అలవాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తాయి. తెల్లాపూర్‌లో ఈ ఇనిషియేటివ్ ప్రారంభమవ్వడం ఆనందంగా ఉంది" అన్నారు. గేమ్ పాయింట్ కో-ఫౌండర్ ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలను రోజువారీ జీవితంలో భాగం చేయడం మా దృష్టి. తెల్లాపూర్ సెంటర్ ఆ దిశగా మరో అడుగు,స్థానిక సమాజానికి సురక్షితమైన, ప్రొఫెషనల్, ప్రేరణాత్మక వాతావరణంలో క్రీడలను ఆడే, నేర్చుకునే, అభివృద్ధి చెందే అవకాశం కల్పించడం మాకు చాలా సంతోషంగా ఉంది" అన్నారు.




ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పేరుగాంచిన గేమ్ పాయింట్ సెంటర్లు, అనేక క్రీడలను ఒకే చోట అందుబాటులో ఉంచుతాయి. ప్రతి సెంటర్‌ను భద్రత, పరిశుభ్రత, సౌకర్యంపై దృష్టి సారించి రూపొందించారు. ప్లేయర్ లౌంజ్, క్వాలిటీ ఎక్విప్‌మెంట్ రెంటల్స్, శుద్ధి చేసిన తాగునీరు, షవర్స్, స్పోర్ట్స్ స్టోర్ వంటి ప్రీమియమ్ సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. గేమ్ పాయింట్ క్రీడాభిమానుల కోసం ఒక అల్టిమేట్ స్పోర్ట్స్ డెస్టినేషన్గా నిలుస్తోంది.తెల్లాపూర్ సెంటర్ ప్రారంభంతో, హైదరాబాద్‌లో బలమైన క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడంలో గేమ్ పాయింట్ తన కట్టుబాటును మరింత బలపరుస్తోంది.

# కంచి మహేందర్ ఆధ్వర్యంలో కన్నుల విందుగా గణేశ్ శోభాయాత్ర

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ బ్రిడ్జ్ వద్ద గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కంచి మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా 5000 మందికి అన్నదానంతో ప్రతి ఏటా ఫతేనగర్ వాసులకి అందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని ఈసారి కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యంత వైభవంగా ఫతేనగర్ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంగరంగ వైభవంగా కంచి మహేందర్ సారథ్యంలో సాగిన శోభాయాత్ర కనులారా తిలకించి పులకించి పోయారు. మహిళలు దాండియా నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# వినాయకుని మండపాల్లో లడ్డూకి మంచి గిరాకీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయకచవితి అంటే కుడుములు, ఉండ్రాళ్లు గుర్తుకువస్తాయి. వీటి తర్వాత స్థానం లడ్డూకే దక్కుతుంది. ఈ సమయంలో వినాయకుని మండపాల్లో లడ్డూకి మంచి గిరాకీ ఉంటుంది. వేలు, లక్షల్లో కూడా లడ్డు ధర పలుకుతుంది. కాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ ప్రశాంతి హిల్స్ కాలనీలో ఆదివారం గణపతి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే అత్యధికంగా రూ. 11,11,116 పలికింది. ఈ లడ్డును రచ్చ చక్రధర్, అబ్బూరి శేఖర్, సత్య నారాయణ, నాగరాజు, కిరణ్ కలిసి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ని లడ్డు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేడుకలో మల్కాజిగిరికి చెందిన వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. వీరిలో బీజేపీ రాష్ట్ర నేత దొమ్మాటి సంతోష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తోట నాగేశ్వరరావు, మోనార్ భాగ్యనంద్ రావు, బాల్ రెడ్డి, టీడీపీ నేత కరణం గోపి తదితరులు హాజరై అశేష భక్త జనసందోహానికి స్వాగతం పలికారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



గణపతి నవరాత్రులలో పూజలందుకున్న బాలాపూర్ లడ్డూ ని లింగాల దశరథ్ గౌడ్ 35 లక్షల కు కైవసం చేసుకున్నారు. మహి మాణిత్వం గల లడ్డు ని దర్శించుకొని గ్రహీత ను రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ లు శాలువాతు సత్కరించారు. కార్యక్రమంలో శుభోదయకాలనీ అధ్యక్షులు గ్యారాల శ్రీకాంత్ గౌడ్, మల్లేష్ కురుమ, పాండు, శ్రీధర్ గౌడ్ ,సాయి గౌడ్ ,ఎమ్మా భాష, మద్ది చైతన్య రెడ్డి లు పాల్గొన్నారు.....

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్....**

# ఘనంగా మారెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను ఆదివారం మౌలాలి చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించారు. పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శు భాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకు లు మహ్మద్ ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్,హబీబుద్దీన్, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, రాందాసు రాజుముదిరాజ్, దుర్గేష్, ఎన్.రాజుగౌడ్, రుక్మతుల్లా తదితరులు పాల్గొన్నారు

## 1,25,116/రూపాయలు పలికిన హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ గణనాధుని లడ్డూ ప్రసాదం

### ప్రసాదం దక్కించుకున్న కల్పన లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమాని యాదగిరిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఆటోనగర్‌లోని హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన లడ్డూ ప్రసాదం వేలం పాటలో కల్పన లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమాని యాదగిరిరెడ్డి 1,25,116/ రూపాయలకు దర్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు యాదగిరిరెడ్డిని శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్‌బాబు, సెక్రటరీ ఎల్. వెంకట్రావు, కోశాధికారి ఎస్. కృష్ణారెడ్డి, ఆటోనగర్ హెచ్.ఎల్.ఎస్.ఎ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 1,83, 116/ రూపాయలు పలికిన శ్రీ గాయత్రినగర్ ఫేజ్ -4 కాలనీ గణనాధుడి లడ్డూ ప్రసాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ ఫేజ్ -4 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని పడ్డూ ప్రసాదం వేలం పాటలో 1,83,116/ రూపాయలు పలికింది. లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో లక్కరాజు లక్ష్మి అర్జునుడు దంపతులు గెలుచుకున్నారు. ఈసందర్భంగా ఉత్సవ నిర్వాహకులు లడ్డూ విజేత దంపతులను శాలువాతో సత్కరించి వారికి స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ గణనాథుడి వద్ద నవరాత్రులు విశేష పూజలందుకున్న విశిష్టమైన లడ్డూ ప్రసాదం అందుకున్న లక్కరాజు లక్ష్మి అర్జునుడు కుటుంబానికి స్వామి వారి అశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని స్వామి వారి ఆశీస్సులతో వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్యర్యాలు దక్కాలని స్వామి వారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యజ్ఞమూర్తి రవికిరణ్, ఉపాధ్యక్షులు బాలాంత్రపు సుధాకర్, సహాయ కార్యదర్శి సాధుల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు పసునూరి శ్రీనివాస్‌రెడ్డి, ఇవటూరి గిరీష్, సలహాదారులు రాపోలు శ్రీనివాస్, రాచాల రామక్రిష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 విజేతలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందనలు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కరాటే పోటీలో విజేతలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు.మౌలాలి గాయత్రీ నగర్ కు చెందిన పలువురు చిన్నా రులు గత నెల 31వ తేదీన బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో అండర్-18 విభాగంలో మెడల్స్ సాధించారు. ఆదివారం కరాటే కోచ్ శివ, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు మోనార్ భాగ్యనంద్ రావు,శివ శంకర్ సహకారంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వీరిలో గోల్డ్ మెడల్స్ విజేతలు సహస్ర, అభిలాష్, సిల్వర్ మెడల్స్ విజేతలు రిషిత, రితీష్, అద్విత్, వైష్ణవి, శ్రీని క, శ్రీనికేత్, దిశ, తన్వి, బ్రాంచ్ మెడల్స్ విజే తలు దక్ష్ ,నక్ష్, ఆశిష్ లను అభి నందించారు . ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కరాటే వంటి ఆత్మరక్షణ కళలు పిల్లల్లో నైపు ణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ఫిట్నెస్‌ను పెంపొంది స్తాయ న్నారు. ఇటువంటి పోటీల్లో విజయం సాధించడం గొప్ప గౌరవం, ఈ ప్రతిభను మరింతగా మెరిపించే దిశగా చర్య లు తీసుకుంటామని తెలిపారు. చిన్నారులు మరింతగా రాణించాలని,వారి విజయాల వెనుక నిలబడి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల ను, కోచ్‌ను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## 33 మంది కళాకారుల కృతులతో మాధాపూర్ ఆర్ట్ గ్యాలరీలో సామూహిక ఆర్ట్ ఎగ్జిబిషన్



మాదాపూర్ మేజర్ న్యూస్ : మాధాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శనివారం "డీప్ ఇంటీరియర్స్, రిటర్న్ టు అన్‌డిస్కవర్డ్ సెల్ఫ్" అనే థీమ్‌తో సామూహిక ఆర్ట్ ఎక్సిబిషన్ ప్రారంభమైంది. ఢిల్లీకి చెందిన ఆధునిక కళా గ్యాలరీ గ్యాలరీ డాట్‌వాక్ ఆధ్వర్యంలో, సిబ్‌దాస్ సేన్ గుప్తా క్యురేషన్‌లో ఈ ప్రదర్శన సెప్టెంబర్ 13 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు కొనసాగనుంది. భారతీయ కళా ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన అంజోలీ ఏలా మెనన్, ఎఫ్.ఎన్. సౌజా, రామ్ కుమార్, రవీందర్ రెడ్డి, శక్తి బుర్మన్, తోట వైకుంఠం, ఎస్.హెచ్. రాజా వంటి దిగ్గజాలతో పాటు, ఆధునిక తరానికి చెందిన ప్రతిభావంతులైన కళాకారులు కూడా తమ సృజనాత్మక కృతులతో ఆకట్టుకుంటున్నారు. ఈ వేదికలో పలు తరాలు, పలు కళా రూపాలు కలిసిపోవడం ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకత. ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న మొత్తం 33 మంది కళాకారుల జాబితా: అబ్దుల్లా పి.ఎ, అజి వి.ఎన్, అమితేశ్ శ్రీవాస్తవ, అంజుమ్ రిజ్వే, అంజనేయులు గుండు, అంజోలీ ఏలా మెనన్, బి. ప్రభా, భార్గవ్ బర్ల్లా, చంద్రశేఖర్ కొటేశ్వర్, చిప్ప సుధాకర్, దిగ్విజయ్‌సింగ్ జడేజా, ఎఫ్.ఎన్. సౌజా, గాయత్రి, గిజి స్కేరియా, గుర్దీప్ బ్రార్, ఖుష్బు పటేల్, మెహక్ గార్గ్, మురారి ఝా, నిరోజ్ సత్పథి, పరాగ్ సోనర్ఘరే, పూజా ఇరాన్నా, ప్రియరంజన్ పుర్కైట్, రామ్ కుమార్, రవీందర్ రెడ్డి, రిజా కలితా, ఎస్.హెచ్. రాజా, శక్తి బుర్మన్, సౌవిక్ మజుందార్, సుధయదాస్ ఎస్, సుజిత్ ఎస్.ఎన్, టి. వెంకన్న, తేజా గవాంకర్, తోట వైకుంఠం. ప్రదర్శనలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు క్యురేటోరియల్ వాక్‌త్రూ, సినిమా ప్రదర్శనలు, సీనియర్ కళాకారుల ప్రత్యక్ష ఇంటరాక్షన్‌లు కూడా ప్రేక్షకులను కళాయాత్రలోకి తీసుకెళ్తున్నాయి.

## రోమియో, జూలియట్ యునిసెక్స్ సెలూన్‌ను ప్రారంభించిన హీరోయిన్ మీనాక్షి చౌదరి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కూకట్‌పల్లిలోని పాపారాయుడు నగర్ లో లిరోమియో %డ% జూలియట్ యునిసెక్స్ సెలూన్‌లి ను ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి మరియూ మేనేజింగ్ డైరెక్టర్ వీరా తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి మాట్లాడుతూ వ్యక్తిగత గ్రూమింగ్ ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగం, మరియు రోమియో %డ% జూలియట్ వంటి సెలూన్లు వృత్తి నైపుణ్యం, సృజనాత్మకత మరియు సౌకర్యం యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని సృష్టిస్తాయి. అందం, శైలి మరియు విశ్వాసంతో పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ ఒకే పైకప్పు కింద యునిసెక్స్ ప్రీమియం గ్రూమింగ్ సేవలను అందించాలనే వారి దార్శనికతను ప్రశంసిస్తునాను అన్నారు. రోమియో %డ% జూలియట్ యునిసెక్స్ సెలూన్ మేనేజింగ్ డైరెక్టర్ వీరా మాట్లాడుతూ మా కథ రోమియో %డ% జూలియట్ ప్రేమకథ వలె అందం మరియు విశ్వాసం యొక్క బంధంలో పాతుకుపోయింది. ప్రొఫెషనల్ నైపుణ్యం మరియు కస్టమర్ సెంట్రిక్ సేవల ద్వారా అసాధారణమైన గ్రూమింగ్ అనుభవాలను నిరంతరం అందించడం మా లక్ష్యం. కూకట్‌పల్లి ప్రజలకి అత్యంత విశ్వస నీయమైన మరియు ఆకాంక్షాత్మకమైన గ్రూమింగ్ గమ్యస్థానంగా ఉండాలనేది మా దార్శనికత, సరసమైన ధరలకు ప్రపంచ స్థాయి పరిమాణాలతో సెలూన్ అనుభవాలను అంది స్తున్నాం. అత్యాధునిక సాంకేతికతతో అమర్చబడి, ప్రతి క్లయింట్ యొక్క వ్యక్తిగత శైలిని మెరుగు పరచడానికి అంకితమైన నైపుణ్యం కలిగిన నిపుణుల నేతృత్వంలోని ప్రీమియం అనుభవాన్ని ఈ సెలూన్ వాగ్దానం చేస్తుంది.

### భాగ్యనగర్ గణేస్ ఉత్సవ సమితి శ్రద్ధదాస్‌నగర్ ఆధ్వర్యంలో అభ్యుదయ కళా రంజని మొకిరాల ఉద్రాసీన్ బృందంచే ఆర్కెస్ట్రా కార్యక్రమాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శ్రద్ధదాస్‌నగర్ సంతోష్‌నగర్ ఆధ్వర్యంలో అభ్యుదయ కళా రంజని మొకిరాల ఉద్రాసీన్ బృందంచే ఆర్కెస్ట్రా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అభ్యుదయ కళా రంజని కళాకరులైన అన్యమల్ల అనిల్‌కుమార్,రమేష్, శేఖర్,గిరి, హమీత్,ఎం.రాజు,సృజన్ మోతే రఘు,రజినీలు నిర్వహించిన కళా ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా కళాకారులను ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రత్యేకంగా కళాకారులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి గుర్రం జైపాల్‌రెడ్డి ,చైర్మన్ రాత్తూర్ మల్లేశం, కార్యదర్శి బలరాం,శ్రావణ్‌కుమార్,సుభాష్‌చంద్ర, సాధువు యాదవ్,నిరంజన్ యాదవ్,బుద్ధ శ్రీకాంత్ ఇప్పుడునందు అభిషేక్ గౌడ్, పరమేష్ గౌడ్,అభ్యుదయ కళా రంజని వ్యవస్థాపక కార్యదర్శి మొకిరాల ఉద్రాసీన్ బృందంచే




ఆర్కెస్ట్రా,సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేశాయి.

## ఉస్మాన్‌గంజ్‌లో బాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం-తాగునీటి పంపిణీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః ఉస్మాన్ గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్ ) ఆధ్వర్యంలో సామూహిక వినాయక నిమజ్జనంను పురస్క రించుకుని శనివారం ఉస్మాన్‌గంజ్‌వద్ద అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్,ప్రధాన కార్య దర్శి భద్రేశ్వర్,కోశాధికారి సి.ఏ. అనిల్ నాయర్, విజయ్‌భాస్కర్,కె. రాజుల నేతృ త్వంలో భక్తులకు అల్పాహారం,అన్నదానం,తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

### పురానాపూల్ చౌరస్తా వద్ద స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక మండపాలకు స్వాగతం పలికిన రాజేందర్ జైస్వాల్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃసామూహిక వినాయక విగ్రహాల నిమజ్జనం శోభయాత్రను పురస్కరించుకుని శనివారం సాయంత్రం పురానాపూల్ చౌరస్తావద్ద ప్రముఖ సంఘ సేవకుడు స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికవద్ద ట్రస్ట్ చైర్మన్,సంఘ సేవకులు రాజేందర్ జైస్వాల్ ఆధ్వర్యంలో స్వాగత వేదికకు విచ్చేసిన కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ కొరని సునీల్‌ను, రాజేందర్ జైస్వాల్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పలు వినాయక మండపాల నిర్వాహకులనుకూడ ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ జైస్వాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక నిమజ్జనం సందర్భంగా ఈ మార్గంలో నిమజ్జనానికి బయలుదేరుతున్న వినాయక విగ్రహాల నిర్వాహకులను వేదికమీదకు పిలిచి,వారిని సగౌరవంగా,ఘనంగా సత్కరించడం తమ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. తన తండ్రి కుందన్‌లాల్ జైస్వాల్‌గారు కూడా స్వాతహాగా సంఘ సేవకుడుగా తనవంతు ఎంతో సేవలు అందించినారని, తమ కుటుంబంఅంతా ఆయన అడుగుజాడల్లో నడిచి,ఆయన ఆశయ సాధనకోసం పాటుపడుతున్నట్లు ఆయన చెప్పారు.

# గురువందనం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత్ వికాస పరిషత్ ఆధ్వర్యంలో గురు వంద నం కార్యక్రమం జరిగింది. కేశవ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం కి విశిష్ట గురువందనాన్ని నిర్వహించారు అధ్యక్షుడు నాగశేఖరగుప్తా కార్యదర్శి శివరామకృష్ణ చౌడూరు నరసింహారావు సాధన నరసింహాచార్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ లోని వివిధ శాఖలు ప్రతిపాదించిన 32మంది లబ్ద ప్రతిష్టు లైన ఉపాధ్యాయులను గురువందనం 5గురు ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన డా అన్నదానం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.శ్రీ కీర్తన అదిత ప్రమరధ్వజ రాఘవేంద్రలకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలను అందజేశారు.సభలో సాధన నరసింహాచార్య కె ఎస్ ఆర్ ప్రసాద్ వీర ప్రతాప్ హుక్కా శ్రీనివాస్ అశ్విని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలిం గంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్ లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నిరూస బ్యాంక్వెట్ హాల్ లో బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరిరామచందర్ యాదవ్ అధ్యక్షతన బీసీ కులాల, బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. 80 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత పాలకుల బీసీల పట్ల వహించిన నిర్లక్ష్యం వలన బీసీలకు నష్టం జరిగిందని, ఒక గొప్ప సంకల్పం తో పోరాడి కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిన ఘనత సీఎం కు చెందుతుందని తెలిపారు. అందులో భాగంగా బీసీలకు వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్, ఓ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ గారు, మహిపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సైదులు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ



కొంపల్లి మేజర్ న్యూస్ : షాపూర్ నగర్ ఎంజె గార్డెన్స్ లో చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగువేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేసారన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ మాత్రం పెంచలేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు, ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు.

# నిమజ్జనం విజయవంతంపై కృతజ్ఞతలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనుషుల పెద్ద చెరువు ప్రాంగణంలో వినాయక నిమజ్జన మహోత్సవం విజయవంతం కావడంపై జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి, టీజీ ఎస్పీడీసీఎల్, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దామోదర్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 1,55,000/రూపాయలు పలికిన ఆజాద్ క్రాంతి సంఘ్ గణనాథుడి లడ్డూ

## వేలం పాటలో దక్కించుకున్న స్ఫూర్తి ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ



వనస్థలిపురం,మేజర్ న్యూస్: వనస్థలిపరం ఆజాద్ క్రాంతి సంఘ్ 30వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంత్సరం మాదిరిగానే ఈ సారి కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దాలుగా నిరంతరాయంగా భక్తి శ్రద్దలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తు కాలనీ యువతలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, పలు సామాజిక సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తున్న సంఘం ఈ సారి ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. ప్రతి సారి లాగానే ఈ సారి కూడా గణపతి లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం మధ్య నిర్వహించారు. ఈ వేలం పాటలో స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని 1,55, 000/ రూపాయలకు (లక్ష యాభై అయిదు వేల రూపాయలకు) స్ఫూర్తి ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ఈ సందర్భంగా లడ్డూ విజేతను శాలువాతో సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు స్వామి వారి లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వినోద్ కుమార్, సరోజ్, విశ్వనాద్, రవి, పాండురెడ్డి, శ్రీకర్, సందీప్ మున్నా, ఆకాష్, చందు, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవం

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవం జరిగిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఈ విషయమై ఆమె ఆదివారం మాట్లాడుతూ నవరాత్రులు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించారన్నారు. వాడవాడలా కొలువుదీరిన గణనాథ విగ్రహాలు భక్తుల నీరాజనాలు అందుకున్నాయన్నారు. మేళతా ళాలు,డప్పు చప్పుళ్ళ మధ్య ఆనందోత్సాహాలతో వినాయక నిమజ్జన శోభాయాత్రలు సాగాయన్నారు. మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు కన్నుల పండువగా వినాయక నవరాత్రులు జరిగాయని తెలిపారు. నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. మండపాలకు కూడా ఉచిత విద్యుత్ పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చివరి రోజైన శనివారం సామాన్య భక్తులతో అతి సామాన్యుడిగా పర్యటించిన సీఎం అందరి మనసులను గెలుచుకున్నారని తెలిపారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు,మున్సిపల్, రెవెన్యూ,విద్యుత్, రవాణా,పంచాయతీ రాజ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి,ఉత్సవ కమిటీల సభ్యులు, మండపాల నిర్వాహకులు,క్రేన్ ఆపరేటర్లు, భక్తులు అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజాపాలనలో పండుగలు కూడా ఎటువంటి బేధభావాలకు తావు లేకుండా జరగడం ఆనందదాయకమని అన్నారు.

# వేలంపాటలో గణేష్ లడ్డూను దక్కించుకున్న రాచమల్ల నాగేశ్వర్ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మియాపూర్ వాస్తవ్యులు, ఓ బి సి అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా అర్బన్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ లడ్డు వేలం పాటలో రూ. 3,52,000 వేలకు దక్కించుకున్నారు.. ఈ సందర్భంగా లడ్డూను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకొన్నారు. మరోక లడ్డూ లక్కీ డ్రాలో కలల్ శుభాన్ గౌడ్ కి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు రాంచందర్ ముధిరాజ్,రాచమల్ల వెంకటేష్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, బండారు అశోక్ ముదిరాజ్, రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, లక్ష్మీనారాయణ ముధిరాజ్,బండారు గోపాల్ ముధిరాజ్,రాచమల్ల భాస్కర్ గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, ఎలియాస్ షరీఫ్,బందరు మోహన్ ముధిరాజ్,బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కందికొండ శ్రీనివాస గౌడ్,తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, మునికొండ రాజు,శ్రీశైలం ముదిరాజ్, మన్నె నరేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సెక్రటేరియట్ అడిషనల్ సెక్రటరీ డి. యాదగిరికి ఘన సన్మానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కార్యాలయంలో అడిషనల్ సెకరటరీగా విధులు నిర్వహిస్తున్న డి. యాదగిరి పదవీ విరమణ కార్యక్రమం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మల్లికార్జుననగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ కౌన్సిలర్, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరై విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది కేవలం వయస్సుకే కానీ శరీరానికి కాదని, చేతనైనంత మేరకు యాదగిరి అనుభవాలను తను చేసిన పనిలోని విధి విధానాలను సమాజానికి అందించి తన వంతు సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా ఈశ్వరమ్మ యాదవ్ సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన యాదగిరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్, మల్లికార్జుననగర్ సంక్షేమ సంఘం మాజీ అద్యక్షులు నెహ్రూ, మధుసూదన్‌రెడ్డి, రవికుమార్, బి. భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## డి.జె.ల శబ్దానికి భారీగా బ్రేక్ ....నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న రోగుల సంబంధితులు

### ఆదివారం జరిగే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో డి.జె.ల శబ్దాలకు నగర పోలీసులు చెక్ పెడతారా....?

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జంట నగరంలో శనివారం,ఆదివారాల్లో నిర్వహించిన గణేష్ విగ్రహాల సామూహిక నిమజ్జనాల శోభయాత్రలో డి.జె.ల భారీ శబ్దాలకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గట్టిగా కృషి చేయడంతో,ఈసారి జరిగిన గణేష్ విగ్రహాల నిమజ్జనంలో డి.జె.ల భారీ శబ్దానికి అడ్డుకట్ట పడడంతో, పలు వ్యాధుల బారిన పడి రోగుల కుటుంబీకులు,మేధావులు,సంఘ సేవకులు పోలీసులు చేపట్టిన చర్యలపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే.... ఆదివారం నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపులోకూడ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ డి.జె.ల భారీ శబ్దానికి అడ్డుకట్ట వేస్తారా! అనే సందేహాలు నగరవాసుల్లో చర్చానీయాంశంగా మారింది. ఇప్పటికే ఆదివారం రోజు సాయంత్రంనుంచి పాత బస్తీతోపాటు ఇరు మతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న సరిహద్దు ప్రాంతాల్లో భారీ శబ్దంతో లౌడ్ స్పీకర్‌ను వినియోగించి, శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారు. ఇప్పటికే గత 20 రోజులుగా నగర పోలీసులు ప్రతి రోజు తీవ్ర టెన్షన్‌తో విధులు నిర్వహించి, కనీస నిద్రకు నోచుకోవడంలేదు. అయినా పోటా పోటీగా సాగే భారీ శబ్దాలు వృద్ధులకు,వివిధ వ్యాధులబారిన పడిన రోగులకు వారిని మరింత భయాందోళనకు,మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇదిలా ఉండగా నారాయణపేట్‌లో ఓ యువకుడు డి.జె. శబ్దానికి ఆకస్మాత్తుగా గుండెపోటులో మృతి చెందాడని, అతన్ని కాపాడేందుకు ఎస్.ఐ. తాత్కలిక పరీక్షలు నిర్వహించినప్పటికి ఏలాంటి ప్రయోజనం కలుగలేదు. అయితే మన భాగ్యనగరంలో అధిక శబ్దం ఉంటేనే, పండుగలను ధూం...ధామ్‌గా చేసుకోవచ్చనే ఆలోచన మెదడులో వెలిసింది. రోగులు,ప్రజలు ఏమైనా ఫర్వాలేదు. తమకు ఆనందం,సంతోషం,వినోదం లభిస్తేచాలు అనే పోకడలో ఉన్నారు. ఈ వెర్రీ భారీ శబ్దాలు చివరికి పోకిరీలమధ్య గొడవలకు దారితీయడంవల్లనే, గతంలో నగరంలో మతఘర్షణలకు దారితీసింది. ఏది ఏమైనప్పటికి, మత ఘర్షణలకు స్థానిక రాజకీయాలుకూడా తోడవడంతో, మతఘర్షణలవల్ల సామాన్యులు,మధ్యతరగతి ప్రజలే బలి పశువు అయిన విషయం నగరవాసులకు తెలిసిందే. గతంలో సమస్యాత్మకమైన ప్రాంతాల్లో పోలీస్ నిఘా,బందోబస్తును భారీగా మోహరించవల్సి ఉండగా,నామమాత్రపు పోలీసు బందోబస్తువల్ల,ఇరు మతాలకు చెందిన పోకిరీలు,మతోన్మాదులు,రౌడీలు కుమ్మక్కుఅయి,తమ వ్యక్తిగత ప్రతిష్టను చాటుకోడానికి గతంలో మతఘర్షణలకు ఆజ్యం పోవడంతో, నగరంలో మత ఘర్షణలవల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని పోలీసు యంత్రాంగం పూర్తిగా వినియోగించడంవల్ల,నాటి పరిస్థితులకు తావులేకుండా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేక చొరవ తీసుకుని,వివిధ శాఖల అధికారులతో,తమ పోలీసు అధికారులు,కిందిస్థాయి పోలీసు అధికారులతో ఏప్పటికప్పుడు సమన్వయంతో వ్యవహారించి, కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో ఈసారికూడ గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. దీంతో నగరవాసులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌కు, నగర పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## జియాగూడలోని ఇమాంపురాలో ప్రతిష్టించిన వినాయక మండపాల లడ్డు వేలంకు విశేష ఆదరణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం బల్దియా కమ్యూనిటీ హాల్‌వద్ద ప్రతిష్టించిన గణేష్ విగ్రహాల మండపంవద్ద వినాయకుడి లడ్డు వేలం పాట శనివారం నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఇక్కడి మండపంవద్ద రెండు లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఒక లడ్డుకు రూ. 1,15,000లకు కె. శ్రీకాంత్,చిన్న లడ్డు వేలం పాటకు రూ. 31,600లకు ఏ.చేతన్‌లు వేలం పాటలో పాల్గొని లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న కె.శ్రీకాంత్,ఏ.చేతన్‌లను శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో వినయ్‌కుమార్,జస్వంత్‌కుమార్,ఎం.మహేష్, శివకుమార్ ,సంతోష్‌కుమార్, లక్ష్మినారాయణ,మహేందర్,సి. ఆనంద్‌కుమార్,నరేష్, నర్సింగ్‌రావు,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు

- మనసురాబాద్, నాగోల్ డివిజన్లో కుప్పలు తిప్పలుగా అనుమతులు లేని నిర్మాణాలు
- రోడ్డును ఆనుకొని చేపట్టిన నిర్మాణాలపై చర్యలు శూన్యం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్న ప్రజలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్, నాగోల్ డివిజన్లలో అక్రమ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అర్హతలు లేకుండా నిర్మాణదారులు విచ్చలవిడిగా భారీ షెడ్ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై అధికారుల నిఘా లేకపోవడంతో అక్రమ నిర్మాణాదారులు రాత్రి, పగలు తేడా లేకుండా నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన ఈ నిర్మాణాల వెనకాల కొంతమంది అధికార పార్టీ నేతల ఒత్తిడితో అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అధికారుల అలసత్వంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నాగోల్, మనసురాబాద్ డివిజన్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వేలంపాటలో గణేశ్ లడ్డూను దక్కించుకున్న రూపాని రాజు





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ లో శ్రీ సిద్ధి వినాయక యూత్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ. 3,09,000 వేలకు రూపాని రాజు దక్కించుకు న్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, మంజునాథ్, కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలి

### సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 07): భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ లేబర్ గుర్తింపు కార్డు ఇవ్వాలని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని ఆకులమైలారం గ్రామంలో సాధరణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... భవన నిర్మాణంలో కార్మికులు శ్రమతో కూడిన పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తున్నారని కానీ వారు ఉండడానికి గూడలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో తాపీ మేస్త్రీలు, నిరుపేద కార్మికులకు ఉండడానికి ఇంటి స్థలాలు చూపించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.కార్మికులందరికి లేబర్ గుర్తింపు కార్డు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుల సత్తయ్య, కార్యదర్శి శ్రీరాములు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆనంద్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో రేనా క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆనంద నగర్ కాలనీ , దాత్రీ కాలనీ వాసులు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్యుసిడి ల్యాబ్స్ అధినేత రవీందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్లు రమేష్, గైనకాలజిస్ట్ డా. ఎలిజబెత్ మండేల, అధ్యక్షులు ఎమ్. శివరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండా ఆనందరెడ్డి, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని లడ్డూ వేలం



మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం విఘ్నేశ్వరుని లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు పాల్గొన్నారు. ఈ లడ్డు వేలం పాటలో శ్రీశ్రీ పోచమ్మ టెంపుల్ యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. 6,20,000కు కైవసం చేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో డప్పు దరువులతో, కోలాటం ఆటలతో గణపతిని గంగ బడికి చేర్చేందుకు బయలుదేరారు. విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రజలకి ప్రతి సంవత్సరం ఉండాలని గణనాధుని కోరుకుంటున్నానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాసాని వీరేష్, నిజాంపేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఆగం రాజు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.